**STUAP**

రాష్ట్రోపాధ్యాయ సంఘం, ఆంధ్రప్రదేశ్

The State Teachers' Union, Andhra Pradesh

STU

H.No. : 14-13-11, S.T.U. Bhavan, Kutumba Rao Street, Hanuman Peta, Vijayawada - 3, Ph : 0866 - 2578959

# కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ పై వివరణ

**కూర్పు:**శ్రీ డి. దేవరత్నం స్కూలు అసిస్టెంట్(లెక్కలు) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పిడుగురాళ్ళ-522413,గుంటూరు జిల్లా.9949407437.

శ్రీ షేక్ మహమ్మద్ రఫీ, సె.గ్రే.టీ. . మం.ప.ప్రా.పాఠశాల(సీతారాంపురంతండా) పిడుగురాళ్ళ-522413, గుంటూరు జిల్లా.9290794844

**సూచిక:** ది.01-09-2004తర్వాత ఉద్యోగంలోకి చేరిన వారికి ప్రస్తుతం సర్వీసు పెన్షన్,కమ్యుటేషన్ & పి.యఫ్ వంటి సౌకర్యాలు వర్తించవని గమనించాలి. భవిష్యత్తులో సమైఖ్యఉపాధ్యాయ పోరాటాలతో సాధిద్దాం.

## గౌరవనీయులైన సి.పి.యస్. ఉపాధ్యాయులారా,

1920 సం॥నాటికి సివిల్ ఉద్యోగులకు ఉన్న **కాంట్రిబ్యూటరీ ప్రావిడెంటు ఫండు**కు బదులుగా ప్రత్యామ్నాయంగా ఇపుడున్న పెన్షన్ విధానం అమల్లోకి వచ్చినది. 1957 సం॥ లో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు అందరికి ఈ విధానాన్ని తప్పనిసరి చేసియున్నారు. ఆ తరువాత అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు కూడా అదే విధానాన్ని పాటించాయి. ఈ పాత పెన్షన్ విధానం ఒక సామాజిక భద్రత సౌకర్యంగా అమలులో వుంది. ఉద్యోగులకు ఉన్న ఇతర సామాజిక భద్రతల కంటే ఇపుడున్న పెన్షన్ పద్ధతి చాలా మెరుగైనది అనుటలో అతిశయోక్తిలేదు. ఈ పాత పెన్షన్ పొందుటకు ఉద్యోగులు తమ జీతాల నుంచి చందా ఏమి **(కాంట్రిబూషన్)** చెల్లించనవసరం లేదు. ఇంకనూ ఉద్యోగుల పొదుపు కోసమై **భవిష్యనిధి** ఖాతాకు మాత్రం నెల నెల జీతం నుండి చందా చెల్లిస్తారు. దీని మొత్తంపై ప్రభుత్వం ఎప్పటికప్పటి నిబంధనలు ప్రకారంగా వడ్డీ చెల్లిస్తుంది. ఈ పాత పెన్షన్ వలన ఉద్యోగి రిటైర్ అయిననూ ప్రతి నెల,నెల జీతము వలె పెన్షన్ వచ్చునని ధైర్యం ఉంటుంది.

## పెన్షన్ విధానంపై జరుప బడిన సంస్కరణలు

ప్రభుత్వంపై ఉద్యోగుల వలన ఎక్కువ ఆర్థిక భారం పడుతుందనే ఘోరమైన ఆలోచనతో ప్రస్తుత పాతపెన్షన్ రద్దు చేయుటకు **2001-2002** ఆర్థిక సంవత్సరములోనే కేంద్ర ప్రభుత్వం వారు **నూతన పెన్షను విధానం** ప్రవేశ పెట్టడానికి **శ్రీ బి.కె.భట్టాచార్య,** కర్నాటక మాజీ ప్రధానకార్యదర్శి వారిని ఛైర్మన్‌గా నియమిస్తూ, ఈ విధానంలో పలు సూచనలు, సలహాలు ఇవ్వవలసిందిగా కోరిన పిదప, కొత్తగా **పెన్షన్ నిధుల నియంత్రణ, అభివృద్ధి సంస్థ** ( పి.యఫ్.ఆర్.డి.ఎ ) అనే ఒక ట్రస్టును ఆగస్టు 2003న కేంద్ర ప్రభుత్వంచే నెల కొల్పి, **అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ** చే(ఐ.యం.యఫ్) అధ్యయనం జరిపి నూతన ఆర్థిక విధానాన్ని ముందుకు తెచ్చే ఉద్దేశ్యంతో పెన్షన్ ఖర్చులపై కన్ను వేసి **వర్కింగ్ పేపర్ ఆన్‌పెన్షన్ రిఫార్మ్స్ ఆన్ ఇండియా** అనే డాక్యుమెంటు తయారు చేసిన ఫలితంగా **నూతన పెన్షన్ విధానం (యన్.పి.యస్)** రూపొందించ బడినది.

అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ, ప్రపంచ బ్యాంకు పాలసీలను యధాతథంగా అమలు చేస్తున్న భారత ప్రభుత్వం ఈ నూతన పెన్షన్ విధానాన్ని ది. 01-01-2004 నుండి అమలులోకి తెచ్చింది. మన రాష్ట్ర ప్రభుత్వం కూడా **జి.ఓ.నెం.653, 654 & 655 ఫైనాన్స్, తేది.22-09-2004** ప్రకారంగా ది.**01-09-2004** నుండి ఉద్యోగం నందు చేరిన ప్రతి వారికి అమలులోనికి తీసుకొని వచ్చినది.

# బిల్లు యొక్క పూర్వాపరాలు

**2003** లోనే ట్రస్టు ఏర్పరిచిన తదుపరి పెన్షన్ సంస్కరణలపై నాటి ప్రభుత్వం పార్లమెంటు నందు బిల్లును ప్రవేశపెట్టగా, పార్లమెంటు సభ్యులు కొన్ని సవరణలు కోరగా, మరలా పార్లమెంటు నందు **2005** నందు నాటి ప్రభుత్వం బిల్లు పెట్టుటకు ప్రయత్నించగా, వామ పక్షాలు తీవ్రమైన అభ్యంతరము & సమైక్య ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల ఆందోళన ఫలితంగా ఆగిపోయింది. దీనిపై ప్రభుత్వం ఒక కమిటీని ఏర్పరిచింది. ఈ కమిటీ ఇటువంటి కొత్త విధానం అమలు చేసేటపుడు పలు జాగ్రత్తలు అవసరమని, ఇంకా పలు సూచనలు చేసింది. మరలా అధికారంలోకి వచ్చిన యు.పి.ఎ-II కాంగ్రెస్ ప్రభుత్వం కొన్ని సవరణలతో **ది 24-03-2011న** పార్లమెంటు నందు బిల్లును ప్రవేశపెట్టారు. దీనిపై ది.08-04-2011న పార్లమెంటు స్థాయిలో **స్టాండిగ్ కమిటీకి** నివేదించారు. దీనిపై ది. **30-08-2011న** కమిటీ నివేదిక సమర్పించింది. **ది.16-11-2011న** కొన్ని సవరణలతో **కేంద్ర మంత్రివర్గము** అమోదం తెలిపింది. దీనితో పెన్షన్ రంగంలో **26% విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను** అనుమతిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. దీనిపై తీవ్ర స్థాయిలో **దిః 25-11-2011న** డిల్లీ వీధుల్లో ఈ బిల్లుకు వ్యతిరేకంగా వామపక్షాలు, ఉపాధ్యాయ, ఉద్యోగ, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో **మార్చ్‌టు పార్లమెంటు** నిర్వహించారు. కాని **ది.04-09-2013న** (సి.పి.యస్. ప్రారంభించిన 9సం॥ల తదుపరి ) మాత్రమే ప్రతిపక్షంలోని బి.జె.పి.సహాకారంతో, కాంగ్రెస్ ప్రభుత్వంఈ PFRDA BILL – 011ను పార్లమెంటు నందు ఆమోదింప చేసింది.

## జి.ఓ.యంయస్.నెంః 655 ఫైనాన్సు, తేదిః22-09-2004లోని ముఖ్యాంశాలు

1) ది.1-9-2004 నుండి ఉద్యోగంలో చేరిన ప్రతి వ్యక్తి ఈ స్కీము నందు నిర్బందంగా ఒక మెంబరుగా చేరి, ప్రతి నెల జీతము నుండి బేసిక్‌పే+డి.ఎ మొత్తంపై 10శాతం కంట్రిబ్యూషన్‌ను జనరల్ ప్రావిడెంటు మాదిరిగానే రికవరీ చేసి క్రింద తెలుప బడిన పద్దులకు ఉద్యోగి కంట్రిబ్యూషన్ జమ చేయవలయును.

| Govt./M.P./Z.P Employee Contrn. | Aided Institutions Employee Contrn. |
|---|---|
| 8011 - Insurance and Pension Funds | 8011 - Insurance and Pension Funds |
| M.H. 106 - Other Insurance & Pension Funds | M.H. 106 - Other Insurance & Pension Funds |
| SH(04) - A.P.State Govt. Employees contribubutory Pension Scheme (to be Opened) | SH(05) - A.P.Aided Institutions Employees Contributory Pension Scheme (to be Opened) |
| 001 - Employee Contribution | 001 - Employee Contribution |
| 002 - Govt. Contribution | 002 - Govt. Contribution |

2) అదే విధంగా ప్రభుత్వం అంతే మొత్తంను క్రింద తెలుపబడిన పద్దులకు జమ చేయబడును.

2071 - Pension and Other Retirement Benefits 01 - Civil
MH 800 - Other Expenditure, SH(05) – Contribution to Contributory Pension Scheme of A,P.State Govt. Emnployees ( to be opened) 320- Contributions.

3) అకౌంటంట్ జనరల్, ఆం.ప్ర హైదరాబాదు వారు ఉద్యోగులకు **సి.పి.యస్. ఇండెక్స్** నెంబరులను కేటాయించి, సంవత్సరం వారీగా అకౌంటును నిర్వహించబడును

4) ప్రతి నెలజీతము నుండి మినహాయించబడిన కంట్రిబూషన్ వివరములు ప్రత్యేకమైన ఎనగ్జర్లు అనే షెడ్యూలు ద్వారా నెలసరి బిల్లుకు రెగ్యులర్ షెడ్యూల్స్ మాదిరిగానే సంబంధిత డి.డి.ఓ.లు జతచేయ వలయును.

5)పైవిధంగా ఉద్యోగుల ఖాతాకు & ప్రభుత్వ ఖాతాకు జమచేయబడిన రెండింటి మొత్తమును అకౌంటంట్ జనరల్, ఆం.ప్ర. హైదరాబాదు వారు **పెన్షన్ నిధుల నియంత్రణ,అభివృద్ధి సంస్థ** (పి.యఫ్.ఆర్.డి.ఎ )కు బదలాయించబడును.

# జి.ఓ.యం.యస్.నెంబరు 151, తేది.02-07-2007లోని ముఖ్యాంశాలు

1) క్రింద తెలుపబడిన ప్రకారంగా ఉద్యోగి 10% కంట్రిబూషన్ జమఅగు హెడ్ ఆఫ్ అకౌంట్సును మార్చుటమైనది.

| Govt./M.P./Z.P Employee Contrn. | Aided Institutions Employee Contrn. |
|---|---|
| 8342 - Other Deposits | 8342 - Other Deposits |
| M.H. 117 - Defined Contribution Pension Scheme for Government Employees | M.H. 117 - Defined Contribution Pension Scheme for Govt. Employees |
| SH(04) - A.P.State Govt. Employees contribubutory Pension Scheme (to be Opened) | SH(05) - A.P.Aided Institutions Employees Contributory Pension Scheme (to be Opened) |
| 001 - Employee Contribution | 001 - Employee Contribution |
| 002 - Govt. Contribution | 002 - Govt. Contribution |

2) అదే విధంగా ప్రభుత్వం 10% కంట్రిబూషన్ జమఅగు హెడ్ ఆఫ్ అకౌంట్సును కూడా మార్చుటమైనది.

2071 - Pension and Other Retirement Benefits 01 - Civil
MH 117 - Govt.Contribution for defined Contribution scheme
SH(04) – Contrn.to CPS of A.P.State Govt. Employees ( to be opened)
320- Contributions. SH(05) – Contrn.to CPS of A.P.State Aided Institutions Employees ( to be opened)

3)ది.1-9-2004 తదుపరి ఉద్యోగం నందు చేరిన వారికి జి.పి.యఫ్ లేక పియఫ్ నెంబర్లు కేటాయించరాదని &ఉద్యోగులకు కేటాయించవలసిన సిపియస్ ఇండెక్స్ నెంబరు కేటాయింపు భాద్యతలను **దిః30-09-2007** తదుపరి నుండి అకౌంటంట్ జనరల్, ఆం.ప్ర.హైదరాబాదు వారి నుండి **జిల్లాల ట్రెజరీ అధికారులుకు** బదలాయించుచూ & ఉద్యోగుల యొక్క అకౌంటులను నిర్వహించవలసిన భాద్యతను కూడా అప్పగించినది.

## సి.పి.యస్.ఇండెక్స్ నెంబరు స్ధానంలో ప్రాన్ అకౌంటు నెంబరు మార్పు

**భారత ప్రభుత్వం పార్లమెంటు నందు** PFRDA (Pension Fund Reglatory and Development Authority) బిల్లు అమోదం అనంతరము Director of Treasury Hyderabad Lr.No. 16407-C/22/NPS/2009, Dated:26/10/2009 ప్రకారముగా DTA A.P. Hyderabad,PFRDA మరియు NSDL., Bombay as Central Recordkeeping Agency(CRA) for Providing of Services i.e., Opening and Maintenance etc.,of Pension A/cs. of NPS Employees వారికి మధ్య **ది. 21-11-2008న** కుదిరిన ఒప్పందం మేరకు ఉద్యోగుల యొక్క సిపియస్ ఆర్ధిక పరమైన విషయాలపై పూర్తి బాధ్యతను National Security Depository Limited, Bombay as Central Record keeping Agency( CRA) వారికి కేటాయించడమైనది. 1)దీనిలో భాగంగానే రాష్ట్రంలోని అన్ని డిపార్టుమెంట్స్ యొక్క డిడిఓ.లకు రిజిస్ట్రేషన్ నెంబరులను సంబంధితప్రొఫార్మా ద్వారా NSDL,Bombay వారు కేటాయించడం జరిగింది. 2) ఉద్యోగులకు గతములో చెప్పిన ప్రకారంగా కేటాయించబడిన **సిపియస్ ఇండెక్స్** నెంబరు స్థానములో నూతనంగా *PRAN* నెంబరు (**PERMANENT RETIREMENT ACCOUNT NUMBER**) కేటాయింపు & వాటి అకౌంట్లనిర్వహణ నిమిత్తంగా క్రింద తెలుపబడిన ప్రకారంగా రెండు పెసిలిటి సెంటర్లను NSDL,Bombay as CRA వారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేసియున్నారు. .వీరి యొక్క వెబ్‌సైట్ః www.npscra.nsdl.co.in, www.pfrda.org.in

**Facility Centre (FC) – I Address:-** Karvy Consultants Limited, 8-2-60/K, Avenue H, Street No. 1, Road No.10, Opp. Bank of Baroda, Near HSBC, Banjarahills, **Hyderabad.** Ph. 040-23512454 Ext. 393

**Facility Centre (FC) – II Address:-** Karvy Constultants Limited, 47-14-5/1, Eswar Paradise, Dwaraka Nagar Main Road, Ist Floor, Abov e S.B/.I., Near RTC Complex.**Visakha Patnam. 530 016**Ph.0891-2717947 & Cell No. 9177838555 (CHANDRAMOULI).

**విశాఖపట్టణంతో పాటుగా అదనంగా విజయవాడలో విభాజ్య ఆంధ్రప్రదేశ్ నందు రెండవ పెసిలిటి సెంటరు ఏర్పాటు**

**Addl. Facility Centre (FC) – Address:-** Integrated Enterprises(India) Pvt.Ltd., D.No.29-13-29, Kaleswara Rao Rd., Near Dornakal "X"Roads, Besides Indian Bank,Suryaraopet, Vijayawada-520 002, Phone: 0866-2472414 & 2470517 (N.AnithaDevi-9849912524&S.Manohar-9515310258)Vide Rc.No.F2/13188/2013,Dt.5-9-2018 of DTA AP.Amaravathi

## జి.ఓ.యంస్.నెంః 226 ఫైనాన్సు, తేదిః 29-09-2011 లోని ముఖ్యాంశాలు

ది.01-09-2004 నుండి ది. 31-03-2011 వరకు ఉద్యోగి చెల్లించిన మరియు ప్రభుత్వ పరంగా జమచేయబడే 10% కంట్రిబూషన్ ప్రాన్ ఖాతాలలో జమ అయ్యేమొత్తం పరిపాలన పరంగా జాప్యం అయినచో 8% వడ్డీని లెక్కించి సంబంధిత ఉద్యోగి యొక్క ప్రాన్ అకౌంట్లకు నియమ నిబంధనలు ప్రకారంగా జమ చేయబడును.

## జి.ఓ.యంస్.నెంః 196 ఫైనాన్సు, తేదిః 24-07-2012 లోని ముఖ్యాంశాలు

పైన తెలుపబడిన ప్రకారంగా ఉద్యోగి చెల్లించిన 10% కంట్రిబ్యూషన్ జమచేయబడిన పద్దులలోని **8342-117-SH(04)-001** మొత్తమును **PD అకౌంటు 8342-117-SH(04)-002కు** అదేవిధంగా ప్రభుత్వపరంగా 10% కంట్రిబూషన్ జమ చేయబడిన పద్దులలోని **2071-01-117-SH(04)-320** మొత్తంను కూడా **PD అకౌంటు 8342-117-SH(04)-002కు జమచేసి సంబంధిత ట్రెజరీ అధికారులు** ప్రతి నెలకు చెందిన ట్రెజరీ పరిధిలోని ఉద్యోగుల యొక్క కంట్రిబ్యూషన్ మొత్తం కన్సాలిడేషన్ చెక్ తయారుచేసి తద్వారా సంబంధిత ట్రస్టీ బ్యాంక్‌కు బదలాయింపు **ది.01-08-2012** నుండి చేయుటకు ఉత్తర్వులు జారీ చేసారు.ఈ విధంగా ట్రస్టీ బ్యాంకుకు జమ చేయబడిన మొత్తము **పెన్షన్ నిధుల నియంత్రణ,అభివృద్ధి సంస్థ**చే నియమింప బడిన క్రింద తెలుపబడిన 3 **పెన్షను ఫండు మేనజర్లు (PFM)** నందు క్రింద తెలుప బడిన ప్రకారంగా పెట్టుబడి పెట్టును.

1) LIC Pension Fund...........................29%(Old) ....... 32.5% (New)
2) SBI Pension Fund Pvt.Ltd.,............40%(Old) ....... 34% (New)
3) UTI Retirement Solution Ltd.,........31%(Old) ........ 33.5% (New)

పై విధంగా కేటాయించబడిన మొత్తమును 85శాతము ఫిక్స్‌డ్ డిపాజిట్స్ నందు మిగిలిన 15శాతము ఈక్విటీషేర్సు నందు పెట్టు బడి పెట్టడం జరుగుతుంది. దీనితో పాటుగా ఉద్యోగి ఐచ్ఛికంగా Tier-II Account నిర్వహించవచ్చు లేదా నిర్వహించక పోవచ్చు.

## జి.ఓ.యంస్.నెంః 142 ఫైనాన్సు, తేదిః 17-06-2013 లోని ముఖ్యాంశాలు

పై జి.ఓ. ప్రకారంగా ది.01-04-2011 తదుపరి కూడా ఉద్యోగి చెల్లించిన మరియు ప్రభుత్వ పరంగా జమ చేయబడే 10% కంట్రిబూషన్ ప్రాన్ ఖాతాలలో జమ అయ్యే మొత్తం పరిపాలన పరంగా జాప్యం అయినచో 8% వడ్డీని లెక్కించి **2049-03-117-04-450** పద్దుల నుండి డ్రా చేసి సంబంధిత ఉద్యోగి యొక్క ప్రాన్ అకౌంట్లకు నియమ నిబంధనలు ప్రకారంగా జమ చేయబడును.

## చందా మినహాయింపు

రెగ్యులర్ జీతం నుండి బేసిక్‌పే+డి.ఎ మొత్తంపై 10శాతం కంట్రిబ్యూషన్ ను పై విధంగా తెలుపబడిన పద్దుల నందు జమ అగునట్లు మినహాయించి షెడ్యూల్సు నందు వివరాలు నమోదు చేసి ట్రెజరీ వారికి సమర్పించవలెను. అదే విధంగా డి.ఏ. ఎరియర్సు, వార్షిక ఇంక్రిమెంటు ఎరియర్సు వగైరా అపుడు కూడా విధిగా పై విధంగా మినహాయించవలెను. ఉద్యోగి నుండి జమ చేయ బడిన మొత్తమునకు అంతే మొత్తము ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంటు ద్వారా ఉద్యోగి ఖాతాకు కలుపబడును. వీటిని Tier-I Account నందు జమ చేయబడును. Tier-II Account అనేది తప్పనిసరి కాదు ఐచ్ఛికము మాత్రమే.

## ఉపయోగము

1) ఈ మినహాయింపును ఆదాయపన్నుగణన యందు సెక్షను 80-సి క్రింద 1.5లక్షలు వరకు చూపించవచ్చును.
2) ఈ అకౌంటు వివరాలు గోప్యంగా ఉంటాయి.( మన యొక్క పాస్‌వర్డ్ ద్వారా మాత్రమే చూచుటకు అవకాశం కలదు
3) ఉద్యోగం మారిన, మరొక ఉద్యోగంలో నియామకం జరిగిననూ అదే ప్రాన్ అకౌంటుకొనసాగును.
4) సత్వర సేవలు పొందవచ్చును. 5) భారత ప్రభుత్వం చట్ట రూపంలో బిల్లు చేసినది కావున భద్రతకు లోటు లేదు.

## నమోదు వివరాలు చూచుకొనుట

CPS యొక్క అధికార వెబ్‌సైట్ www.npscra.nsdl.co.in నందు DDO/Subscriber ఇందులో వివరాలు ఉండును. ఇందులో Subscriber పార్టు నందు USER ID గా 12 అంకెల PRAN NO.ను PASS WORD గా ప్రాన్ కిట్ నందు వచ్చిన 8 అంకెల I -PINను లేక మార్చుకొనిన పాస్‌వర్డ్‌ను ఉపమోగించి లాగిన్ అయి మన ఖాతా వివరాలు & ఇతర ముఖ్యమైన సమాచారాన్ని పొందవచ్చును.

ఈ సందర్భంలో USER ID / I-PINను తప్పుగా నమోదు చేసిన యెడల PRAN A/C.NO. Lock అవుతుంది. మరలా Re-Issue of I-PIN కొరకు మనమే వ్యక్తిగతంగా వెబ్‌సైట్ నందు Subscriber పార్టు నందు Instant I-PIN అప్షన్ లోనికి వెళ్ళి మరలా క్రొత్త I-PIN పొందవచ్చును. టెలిఫోనులో T-PIN ఉపయోగించి IVR (Interactive Voice Response)
టోల్ ఫ్రీ నెంబరు 1800 222 080 ద్వారా తమ అకౌంటు వివరాలు తెలుసు కొనవచ్చు.

Tier-I Accountనకు సంబంధించి మాత్రము Nodal Officers గా Pr.A.O (Principle Accounts Officer), P.A.O.(Pay&Accounts Officer), DTA (Director Treasuries& Accounts), (Sub-Treasury Officer) & DDO (Drawing & Disbursing Officer) Nodal Officers గా ఉందురు. సంబంధిత నోడల్ అధికారులు ఎప్పుడైతే మీ జీతము నుండి టైర్-1 అకౌంటుకు జమచేయబడునో అప్పటి నుండి మాత్రము Tier-I Account Activation ఉన్నట్లుగా భావించాలి. అందుకే ఉద్యోగములో చేరిన వెంటనే ప్రాన్ నెంబరుకు దరఖాస్తు విధిగా చేయాలి. Tier-I Account నుండి జమ చేయబడిన 10% మొత్తం మరియు ప్రభుత్వ వాటా మొత్తము Trustee Bank (BANK OF INDIA) ద్వారా PFRDA వారు CRAకు పంపినపుడు మాత్రమే Subscriberకు పైన తెలుపబడిన ప్రకారంగా 3 **పెన్షను ఫండుమేనజర్ల(PFM)కు కేటాయిస్తారు.**

పై విషయాలను గమనించగా నూతనపెన్షన్ విధానంలో వచ్చిన మార్పులు గమనించి(జమ అగు పద్దులు మారుట మరియు విధులు నిర్వహణలో భాగంగా అకౌంటంట్ జనరల్, హైదరాబాదు వారి నుండి జిల్లా ట్రెజరీ ఆధికారులకు,మరియు జిల్లా ట్రెజరీ ఆధికారుల నుండి NSDL,Bombay వారికి మార్చుట మరియు సిపిఎయస్ ఇండెక్స్ నెంబరు నుండి **ప్రాన్** నెంబరు మారుట)భవిష్యత్తులో వచ్చే మార్పుల దృష్ట్యా ఆర్థిక పరమైన నష్టము జరగకుండా ట్రెజరీ వారు నిర్వహించు సంబంధిత ప్రొఫార్మా నందు మీ జీతము నుండి ప్రతి నెల మినహాయింపబడు కంట్రిబ్యూషన్ వివరాలు వ్యక్తిగతంగా ప్రతి ఉపాధ్యాయుడు నమోదు చేసుకొని జాగ్రత్త పరుచుకోవడమనేది మన ప్రాధమిక బాధ్యతగా గుర్తించాలి. దీని వలన ఎక్కువ నష్టం వాటిల్లదని గమనించాలి. పై విధముగా ఏర్పడుతున్న సమస్యల దృష్ట్యా సంబంధిత డి.డి..ఓ.లు ప్రస్తుతం నిర్వహించుచున్న పి.యఫ్/ఎ.పి.జి.యల్.ఐ/పి.టి/జి.ఐ.యస్ రికవరీ షెడ్యూల్స్ రిజిష్టరు మాదిరిగానే ప్రత్యేకమైన సిపియస్ రిజిష్టరును కూడా నిర్వహించాలి.

## ప్రాన్ నెంబరు పొందుట & సమాచార సవరణల విధానము

సి.పి.యస్. వర్తించే ప్రతి ఉపాధ్యాయుడు విధులలో చేరిన వెంటనే ట్రెజరీ ఐ.డి. నెంబరు పొందిన వెంటనే Govt. Memo No.F2/13188/2013, Dt.08-02-2018 of DTA, AP, Amaravathi వారి సూచనల ప్రకారంగా

రివైజ్డ్ చేయబడిన CSRF (COMMON Subscriber Registration Form) ద్వారా S5, S6 Covering Letterతో PRAN A/C. No. కోసం Facility Centres కు సంబంధిత నోడల్ అధికారుల ద్వారా (DDO /STO) పంపుకొని మాత్రమే PRAN KIT విధిగా పొందవలెను.

**1) ప్రాన్ నెంబరు కేటాయించిన తదుపరి డి.డి.ఓ.లు విధిగా షెడ్యూల్సు నందు పొందు పరచవలయును.**

**2) ప్రాన్ నెంబరు నందు నమోదు కాబడిన క్రింద తెలుపబడిన ఏ వివరాలు మార్చాలో ఆ వివరాలనే సంబంధిత ప్రొఫార్మా S-2 ఫారంలో పూర్తి చేసి సంబంధిత ట్రెజరీ అధికారులకు ఉద్యోగి యొక్క అర్జీతో పాటుగా సంబంధిత పత్రాలు జతచేసి డి.డి.ఓ.ల ద్వారా తగుచర్య నిమిత్తం పంపుకొనవలెను.**

1. Section-A ......Subscriber Personal Details 2. Section-B ........Subscriber Employment Details.
3. Section-C ......Subscriber Nomination Details 4. Section-D........Subscriber Scheme Details
5. Section-E ...... I-PIN & T-PIN కొరకు Declaration (**కొన్ని అంశాల సవరణలు ఉద్యోగి పరిధిలో చేసుకొనుటకు అవకాశం కల్పించారు**)

3)**అదే విధంగా ఉద్యోగి ఫోటో & సంతకము మార్పు చేయుటకుగాను <u>S-7 & S-8</u>ఫారం ఉపయోగించి సంబంధిత నోడల్ అధికారుల ద్వారా సవరణలు చేసుకొనవలెను.**

**రాష్ట్రోపాధ్యాయ సంఘం,ఆంధ్రప్రదేశ్, గుంటూరు జిల్లాశాఖ వారి యొక్క అభినందనలతో**–Ratnam-Rafi

# 3 రకాలైన ఉపసంహారణ (Withdrawals)

## జి.ఓ.యం.యస్.నెం.62, ఫైనాన్స్, తేది.7-3-2014 ద్వారా విధి,విధానాలు

**1.ఉద్యోగి పదవీ విరమణ (Retirement):**

ప్రభుత్వ ఉద్యోగి 60సం॥ల సర్వీసు పూర్తి చేసిన తదుపరి నిల్వయున్న మొత్తం నుండి 60% మాత్రమే సంబంధిత 101 GS ప్రొఫార్మా ద్వారా చెల్లించబడును. మిగిలిన 40%ను PFRDA వారు క్రింద తెలుపబడిన **7 Annuity Service Providers (ASPs)** నందు సర్వీసు ఇచ్చు నిమిత్తంగా పెట్టుబడి పెట్టుటకు ఫండ్ మేనేజర్లను నియమించిరి. పెట్టుబడి పెట్టిన మొత్తంను 70 సం॥ల వయస్సు వరకు ప్రతి నెల పెన్షన్ రూపంలో చెల్లించబడును. 70 సం॥ల తదుపరి మిగిలినది చెల్లిస్తారు. ఒకవేళ మరణించంచినచో నామినీకి చెల్లించెదరు.

1) Life Insuranced Corporation of India,
2) SBI Life Insurance Company Limited,
3) ICICI Prudential Life Insurance Company Limited,
4) Bajaj Allianz LifeInsurance Company Limited,
5) Star Union Dai-ichi Insurance Company Limited,
6) Reliance Life Insurance Company Limited,
7) HDFC Standard Life Insurance Company Limited,

2. **రాజీనామా** (Resignation).రాజీనామా నాటికి అకౌంటు నందు నిల్వయున్న మొత్తం నుండి 20% మాత్రమే చెల్లించ బడును. మిగిలిని 80% పెన్షను రూపంలో చెల్లించబడును. దీనిని క్లెయిమ్ చేయుటకు గాను సంబంధిత 102GP ప్రొఫార్మా ద్వారా విధి,విధానాల ప్రకారంగా ధరఖాస్తు చేసుకొనాలి.

3. **సర్వీసులో మరణించిన** (Death).
ఈ సందర్భంలో నామినీకి నిల్వయున్న మొత్తం 100% చెల్లించబడును. దీనిని క్లెయిమ్ చేయుటకు గాను సంబంధిత 103GD ప్రొఫార్మా ద్వారా విధి,విధానాల ప్రకారంగా ధరఖాస్తు చేసుకొనాలి. సంబంధితుల చనిపోయిన కుటుంబ సభ్యుల ఆప్షన్ మేరకు ఉద్యోగి ప్రాన్ నెంబరు నందు జమ చేయబడిన మొత్తం ప్రభుత్వానికి చెల్లించుటకు నిర్ణయించుకొని అర్హత గల ప్రభుత్వ ఉత్తర్వుల నియమ నిబంధనల ప్రకారంగా ప్యామిలీ పెన్షన్ పొందవచ్చు.

CRA ADDRESS: NSDL e-Governance Infrastructure Limited, Ist Floor, Times Tower, Kamala Mills Compound, Senapati Bapat Marg, Lower Parel, Mumbai – 400013.Tel(022) 2499 4200.CRA Call Centre: 1800 222 080.
PFRDA ADDRESS:Pension Fund Regulatory & Dev.Authority,Ist Floor,ICADR Building, Plot NO.6,Vasant Kunj Institutional Arear,Phase-II,New Delhi-110070.Tel:+91-11-26897948/49,Fax:+91-11-26897938,Call:**1800 110 708.**

**గమనిక: As per Cir.Memo NO.D4/3058/2013,Dt.15-02-2017 of DTA, AP,Amaravathi వారి ఉత్తర్వులు ప్రకారంగా ఉద్యోగి పదవీ విరమణ తేది నాటికి గాని/ మరణించిన తేది నాటికి గాని ప్రాన్ ఖాతా నందు 5లక్షలు & ఆ లోపు మాత్రమే వుంటే మరియు Pre-Mature గా Exit అయిన ఉద్యోగి ఖాతాలో 2.5లక్షలు&ఆ లోపు మాత్రమే ఉంటే సంబంధితులకు మొత్త నగదు రూపంలో చెల్లించబడును.**

## గ్రాట్యుటీ, ఇన్-వాలిడేషన్ పెన్షన్ మరియు ఫ్యామిలీ పెన్షన్

ఉద్యోగ,ఉపాధ్యాయుల సమైక్య పోరాటాల ఫలితంగా 13 సం॥ల తర్వాత G.O.Ms.No.107 Fin. Dt.29-06-2017 ద్వారా మొదటిగా సాధించినది గ్రాట్యూటీ సౌకర్యం, G.O.Ms.No. 121 Fin. Dt.18-07-2017, G.O.Ms.No.47 Fin. Dt.20-04-2018 & Memo No.F2/3058/2013, Dt.01-08-2018 of DTA, AP ద్వారా రెండవసారిగా ఉద్యోగికి ఇన్ వాలిడ్ పెన్షన్ & మరణించిన ఉద్యోగి కుటుంబాలకు ఫ్యామిలీపెన్షన్ కూడా సాధించడమైనది.

## 25% మార్జిమం సి.పి.యస్ మొత్తం నుండి పాక్షిక ఉపసంహారణ సౌకర్యం

Memo No.F2/3058/2013, Dt.29-10-2018 ,19/7/2021,14/9/2021& Dt.16/11/2021 of DTA, AP ప్రకారంగా కొన్ని నిబంధనలు అనుసరించి జమచేయ బడిన మొత్తం నుండి మార్జిమం 25% పాక్షిక ఉపసంహారణ లోనుగా అన్‌లైన్ ద్వారా పొందుటకు అవకాశం కూడా లభించింది. దీనిపై పూర్తి వివరణ విడిగా ఇవ్వడమైనది.

## ఉద్యోగి తీసుకొన వలసిన జాగ్రత్తలు

1) ఉద్యోగంలో చేరిన వెంటనే ట్రెజరీ ఐడి & ప్రాన్ నెంబరు విధిగా పొందవలెను. ఏమైనా తప్పులుంటే యస్.-2 ఫారం ద్వార మార్పుచేసుకొనాలి.
2) నామినీలను తప్పనిసరిగా పొందు పరచవలెను. లేకుంటే జమ కాబడిన నిల్వ మొత్తము పి.ఎ.ఓ. (డిపార్టుమెంటు)లకు చెందును.
3) రిజిస్ట్రేషను కాబడిన మొబైల్ నెంబరును సాధ్యమైనంత వరకు మనుగడలో ఉంచవలెను. లేకుంటే కొత్తనెంబరును నమోదు చేసుకొనవలెను.
4) జమలు అన్ని నమోదు అవుచున్నాయో లేదో గమనించుకొనవలెను.ప్రతి నెల నందు జమచేయబడిన వివరాలు బిల్ నెంబరుతో,సంబంధిత ట్రెజరీ వారీ ప్రొఫార్మా నందు జాగ్రత్త పరచుకొనాలి. దీని వలన మిస్ క్రెడిట్స్‌కు అవకాశము తక్కువుగా ఉండును.
5) జమ చేయబడిన అనంతరము కేటాయించబడిన ఫండు వాల్యు ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో సరి చూచుకొనవలెను. .
6) దీనిని బట్టి ప్రతి ఉద్యోగికి తప్పని సరిగా మరొకరి మీద ఆధారపడకుండ **కంప్యూటరు పరిజ్ఞానము** అవసరమని గుర్తించాలి.

Note: **As per Cir.Memo NO.D4/3058/2013,Dt.15-02-2017 of DTA, AP,Amaravathi**
. STOPPAGE OF CPS DEDUCTIONS OF THE LAST (3) THREE MONTHS FROM SALARY.